# సిరికొండ లో ఘణంగా రంజా న్ పండుగ

సిరికొండ మార్చ్ 21 (ప్రజా జ్యోతి): సిరికొండ మండల కేంద్రంలో శనివారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు గత 30 రో జులుగా ఉపవాసాలు పడు తూ పవిత్రమైన రంజాన్ పం డుగను అందరూ కలిసి, మెలి సి సోదర భావంతో ఉండాల ని, ఈ సందర్భంగా సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రే, ఉప సర్పంచ్ తోకల రాజు, నాయ కులు కంచం లక్ష్మణ్ పాల్గొని ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలి పారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 23-3-2026 పేజీ :12





## అదిలాబాద్ జిల్లాలో ఘనంగా

# రంజాన్ వేడుకలు

ఈద్గా వద్ద కట్టుదిట్టమైన పో లీసు బందోబస్తు

ప్రశాంతంగా ముగిసిన రంజా న్ ప్రార్థనలు

ఆదిలాబాద్ ఈద్గా మైదానాల వద్ద బందోబస్తు ప్రక్రియను ప రిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

రంజాన్ పండుగ (రమజాన్) ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటి. ఇది ఉపవాసం, ప్రార్థనలు, దానం మరియు ఆత్మపరిశుద్ధి యొక్క నెలగా భావించబడుతుంది. రంజాన్ నెలలో ప్రతి రోజు ఉదయం సూర్యోదయం నుంచి సాయంత్రం సూర్యాస్తమయం వరకు ఉపవాసం పాటిస్తారు. ఈ ఉపవాసాన్ని "రోజా" అని అంటారు.

రంజాన్ పండుగ మనుషుల్లో సహనం, క్రమశిక్షణ మరియు పరస్పర సహకారాన్ని పెంపొందిస్తుంది. ఈ సమయంలో ముస్లింలు ఎక్కువగా నమాజ్ చేస్తూ, ఖురాన్ చదువుతూ దేవునికి సమీపంగా ఉండటానికి ప్రయత్నిస్తారు. పేదలకు దానం చేయడం కూడా ఈ పండుగలో ముఖ్యమైన భాగం.

రంజాన్ ముగిసిన తర్వాత "ఈద్-ఉల్-ఫిత్ర్" పండుగను ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. ఆ రోజున కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి ప్రార్థనలు చేసి, కొత్త బట్టలు ధరించి, రుచికరమైన వంటకాలను ఆస్వాదిస్తారు.

మొత్తం మీద రంజాన్ పండుగ మనుషుల్లో ప్రేమ, దయ, సమానత్వం వంటి మంచి విలువలను పెంపొందించే పవిత్రమైన పండుగగా నిలుస్తుంది.





# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: మహేష్ వర్మ



**మంచిర్యాల, 21,మార్చి (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారి ఆత్మగౌరవంతో ఆటలాడుకుంటోందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ విమర్శించారు. శనివారం మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 23న సోమవారం జిల్లా కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి, వాటికి రాజ్యాంగ పరిరక్షణ కల్పించేలా 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే బీసీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించాలని కోరారు. బీసీల హక్కులను దెబ్బతీస్తున్న ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శాసన మండలి ఆమోదం లేకుండానే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించిన వారిని వెంటనే సస్పెండ్ చేసి, చట్టపరమైన విచారణ జరపాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తాం ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని మహేష్ వర్మ హెచ్చరించారు. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై గళమెత్తేందుకు ఈ నెల 23న మంచిర్యాలలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి బీసీ సంఘాలు, మేధావులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# తెలంగాణ జాగృతి కవిత హల్చల్.. కొత్త రాజకీయ పార్టీతో చల్




**మంచిర్యాల, 21, మార్చి (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనానికి నాంది పలుకుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ స్థాపనకు శ్రీకారం చుట్టారు. "తెలంగాణ ప్రజా జాగృతి" పేరుతో పార్టీని ప్రారంభించేందుకు ఆమె చేపట్టిన చర్యలు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా మహిళలు, బీసీ వర్గాలను కేంద్రంగా చేసుకుని కొత్త రాజకీయ సమీకరణాలకు బాటలు వేయాలని కవిత వ్యూహం రచిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

**పార్టీ నమోదు ప్రక్రియ వేగం**

ఈ ఏడాది జనవరి 23న ఢిల్లీలోని ఎన్నికల సంఘానికి పార్టీ నమోదు కోసం దరఖాస్తు సమర్పించిన కవితకు, ఫిబ్రవరి 23న సాంకేతిక లోపాల కారణంగా దరఖాస్తు తిరిగి పంపబడింది. పార్టీ రాజ్యాంగం, సభ్యత్వ వివరాల్లో స్పష్టత కోరిన ఈసీఐ సూచనల నేపథ్యంలో ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా, ఇటీవల వచ్చిన అనుకూల తీర్పుతో పార్టీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ లభించింది.

**మహిళలుబీసీల అజెండాతో ముందుకు**

తెలంగాణ జాగృతి ద్వారా మహిళల కోసం ఉద్యమాలు నిర్వహించిన కవిత, ఇప్పుడు అదే దిశగా రాజకీయాల్లో ముందుకు సాగుతున్నారు. అదేవిధంగా తెలంగాణలో కీలక ఓటు బ్యాంక్‌గా ఉన్న బీసీ వర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం గమనార్హం. పార్టీ ముఖ్య లక్ష్యాలు ఇలా ఉండనున్నట్లు సమాచారం: మహిళల ఆర్థిక స్వావలంబన, రాజకీయాల్లో అధిక ప్రాతినిధ్యం బీసీలకు రాజకీయ అవకాశాలు, అధిక ప్రాధాన్యం

**బీసీ రిజర్వేషన్ల పెంపు, సామాజిక న్యాయం**

స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారాలకు ప్రోత్సాహం "మహిళలుబీసీలు కలిసే తెలంగాణ రాజకీయాల్లో కీలక శక్తి" అన్న భావజాలంతో కవిత పార్టీని నిర్మించనున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

**లిక్కర్ కేసు తర్వాత కొత్త ఇన్నింగ్స్**

లిక్కర్ స్కాం ఆరోపణల నేపథ్యంలో జైలు జీవితం అనుభవించి, అనంతరం బెయిల్‌పై విడుదలైన కవితకు ఢిల్లీ హైకోర్టు తీర్పు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ కేసులో తనకు సంబంధం లేదని, రాజకీయ కక్షసాధింపేనని ఆమె ఇప్పటికే పేర్కొన్నారు. ఈ పరిణామాల మధ్య కొత్త పార్టీతో ప్రజల్లోకి వెళ్లి తన రాజకీయ భవిష్యత్తును తిరిగి నిర్మించుకోవాలనే సంకల్పం కనిపిస్తోంది.

**కోల్ బెల్ట్‌పై ప్రత్యేక దృష్టి**

సింగరేణి కార్మిక వర్గంలో ఉన్న ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని కోల్ బెల్ట్ ప్రాంతాల్లో పార్టీ బలోపేతానికి ప్రత్యేక వ్యూహాలు సిద్ధమవుతున్నాయి. కార్మిక సంఘాలతో ఉన్న అనుబంధం ఆమెకు రాజకీయంగా ప్లస్ అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో అభ్యర్థులను రంగంలోకి దింపే దిశగా కసరత్తు జరుగుతోంది.

**ప్రజా స్పందన మద్దతు, సందేహాలు**

కొంతమంది మహిళలు, బీసీ వర్గాల నాయకులు కవిత నిర్ణయాన్ని స్వాగతిస్తుండగా, మరికొందరు పరిస్థితులను గమనించే ధోరణిలో ఉన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ పార్టీ ప్రభావం ఎలా ఉంటుందన్నది కీలకంగా మారింది.

**భారీ సభతో ప్రారంభం?**

త్వరలోనే భారీ ప్రజాసభ ద్వారా పార్టీ అధికారిక ప్రారంభానికి కవిత సిద్ధమవుతున్నట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా విస్తృత పర్యటనలు కూడా చేపట్టే అవకాశం ఉంది.

**కవిత పార్టీ కీలక అంశాలు**

పార్టీ పేరు: తెలంగాణ ప్రజా జాగృతి
ఫోకస్: మహిళలు, బీసీలు, కార్మికులు, యువత
బలమైన ప్రాంతాలు: నిజామాబాద్, కోల్ బెల్ట్
ప్రధాన లక్ష్యం: రాబోయే ఎన్నికల్లో ప్రభావం

మొత్తంగా, మహిళలుబీసీలను కేంద్రంగా చేసుకుని కవిత ప్రారంభిస్తున్న "తెలంగాణ ప్రజా జాగృతి" పార్టీ, తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీయనున్నట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ పార్టీ ప్రభావం ఎలా ఉంటుందన్నది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ఆసక్తికర అంశంగా మారింది.



# గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, ప్రెస్ క్లబ్ సభ్యులకు సన్మానం

**జన్నారం,మార్చ్21(ప్రజాజ్యోతి):** మండలం లోని వివిధ గ్రామాల నుండి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన గౌడ కులస్తులకు, అదేవిధంగా గత పది రోజుల క్రితం జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన గాజుల లింగన్న గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన అమరగొండ సతీష్ గౌడ్ కు శనివారం జన్నారం మండల కేంద్రంలోని మార్కెట్ హాల్లో పొనకల్ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చింతలపల్లె సర్పంచ్ గా గెలుపొందిన పంజాల సురేష్ గౌడ్, కవ్వాల్ వార్డు సభ్యునిగా గెలుపొందిన పోడేటి మల్లేష్ గౌడ్, బాదం పెల్లి నుండి వార్డు సభ్యుని గా గెలుపొందిన నాయిని రమేష్ గౌడ్, చింతలపల్లి నుండి వార్డు సభ్యునిగా గెలుపొందిన బుర్ర గడ్డ జగన్ గౌడ్, కలమడుగు నుండి వార్డు సభ్యునిగా గెలుపొందిన నాయిని భూమా గౌడ్ అదేవిధంగా గత పది రోజుల క్రితం జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన గాజుల లింగన్న గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన అమర గొండ సతీష్ గౌడ్‌లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొనకల్ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్, జిల్లా నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు వోల్లాల నర్సాగౌడ్, గౌడ సంఘం నాయకులు పోలేటి నరేష్ గౌడ్, రాస మల్ల ప్రశాంత్ గౌడ్, గర్రెపల్లి శంకర్ గౌడ్, ఏనుగంటి సతీష్ గౌడ్, అంజా గౌడ్, గొల్లపల్లి చంద్రమౌళి గౌడ్, వోల్లాల వెంకటేశ్వర్ గౌడ్, గొల్లపల్లి రమేష్ గౌడ్ వివిధ గ్రామాల నుండి వచ్చిన గౌడ కులస్తులు పాల్గొన్నారు

# ఉపసర్పంచ్ లాహు కుమార్ చొరవతో రహదారి మరమ్మత్తులు

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 21 ప్రజా జ్యోతి :** వాంకిడి మండలం ఖమన పంచాయతీ పరిధిలోని గొల్లగూడ గ్రామంలో రహదారులపై ఏర్పడిన గుంతల కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులు దెబ్బతినడంతో రాకపోకలు కష్టసాధ్యంగా మారాయి. ఈ సమస్యపై సమాచారం అందుకున్న గ్రామ ఉపసర్పంచ్ లోబడే లాహు కుమార్ వెంటనే స్పందించారు. గ్రామంలో గుంతలు ఉన్న ప్రాంతాలను పరిశీలించి, తక్షణ చర్యలు చేపట్టారు. ఇసుక వేయించి గుంతలను పూడ్చే పనులు నిర్వహించారు. దీంతో గ్రామ ప్రజలకు కొంతవరకు ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ లాహు కుమార్ మాట్లాడుతూ, గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఉపసర్పంచ్ చొరవను అభినందిస్తూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు



## ఆసిఫాబాద్ లో రంజాన్ ఉత్సవం: ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా కి శాలువాలతో సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 21 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా గారి నివాసంలో రంజాన్ పండుగ శుభాకాంక్షల సందర్భంగా ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గ ఇంచార్జ్ శ్యామ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ, డీసీసీ ఉపాధ్యక్షుడు తారీక్, డీసీసీ జనరల్ సెక్రెటరీ గాదెవేణి మల్లేష్, కౌన్సిలర్ జాడి వినోద్, సీనియర్ నాయకులు కామ్రే అనిల్ కుమార్ తదితరులు పాల్గొని అబ్దుల్లా గారిని శాలువాలు కప్పి సన్మానించారు. అంతేకాక, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మారుతి పటేల్, మాజీ కోఆప్షన్ మెంబర్ అమానుల్లా పర్వేజ్, తన్వీర్



అహ్మద్, సఫాన్ నాయకులు మరియు కార్యకర్తలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సామాజిక సమ్మేళనానికి మరియు పండుగ ఉల్లాసానికి ప్రతీకగా మారింది.

# గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.

**తెలంగాణ బడ్జెట్లో గల్ఫ్ కార్మికులకు మళ్లీ మొండిచేయి**

**జన్నారం,మార్చ్21(ప్రజాజ్యోతి)** ఎన్నికల సమయంలో గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని తప్పి గల్ఫ్ కార్మికులను మోసం చేసిందని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య, మండల అధ్యక్షుడు మగ్గిడి తిరుపతి లు ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రోజున ప్రవేశపెట్టిన బడ్జెట్లో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం నిధులు కేటాయించకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందని, ఈ బడ్జెట్ ను తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధితో పాటు గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా భాదాకార విషయమని అన్నారు. ఉన్న ఊరిని, కన్న తల్లిదండ్రులని, కుటుంబాన్ని విడిచిపెట్టి గల్ఫ్ దేశాలకు వెళ్లి కష్టపడి సంపాదిస్తూ తమ కుటుంబాలను



పోషిస్తున్న వేలాది మంది కార్మికులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సంక్షేమం కోసం ప్రత్యేక గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పునః పరిశీలించి గల్ఫ్ మృతుల కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని లేనియెడల తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి, గల్ఫ్ జేఏసీతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దుమల్ల ఎల్లయ్య(రెడ్డి), ఉపాధ్యక్షులు కొండకూరి ప్రశాంత్ ,పట్టణ అధ్యక్షుడు తాళ్లపల్లి రాజేష్, పట్టణ కోశాధికారి మద్రిపల్లి అంజన్న లు పాల్గొన్నారు.

## గెట్ టు గెదర్ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగులు పాల్గొనాలి

**మంచిర్యాల, 21మార్చి ( ప్రజా జ్యోతి ):** ఈనెల 22వ తేదీన నిర్వహించనున్న గెట్ టు గెదర్ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు పాల్గొనాలని కార్యక్రమ నిర్వాహకులు రాసకట్ల బాలరాజు తెలిపారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి నెంబరు ఒకటి, ఒకటి ఎ ఇంక్లైన్ లో పనిచేస్తున్న ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. అందరూ ఉద్యోగులు ఒకే చోట చేరితే పాత జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకునే అవకాశం ఉంటుందని అందువల్ల ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 9490378641 మొబైల్ కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.






## రంజాన్ పర్వదినం సందర్భంగా.ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, 21, మార్చి (ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గంలో ప్రత్యేక వేడుకలను శనివారం ఘనంగా జరిగాయి. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అండాలమ్మ కాలనీలో ఉన్న ఈద్గా, బస్ స్టాప్ సమీపంలోని కబ్రస్థాన్ దర్గాలను సందర్శించిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముస్లిం సోదరులతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, రంజాన్ పండుగ శాంతి, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనల ద్వారా మనసును పవిత్రం చేసుకునే ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో సౌహార్దం, సహనం పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## ఘనంగా రంజాన్ వేడుకలు.

**జన్నారం,మార్చ్21(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో శనివారం రోజున రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన ఈద్గాల వద్ద ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేశారు.దేశంలో శాంతి,సౌభ్రాతృత్వం, నెలకొనాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్తించారు. ఒకరికొకరు అలయ్ బలయ్ చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముప్పై రోజులు కఠోర దీక్ష ,కఠోర నియమాలు, ఉపవాసాలు పాటించారు. మండల కేంద్రంలోని పొనకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ధర్మారం వెళ్లే రహదారి ప్రక్కన ఉన్న ఈద్గా వద్దకు పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్,జన్నారం మాజీ సర్పంచ్ నందు నాయక్ లు వెళ్లి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అండర్-14 జట్లకు కుమ్మరి మల్లేష్, లావణ్య మేనేజర్‌గా ఎంపిక

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 21 ప్రజా జ్యోతి :** జార్ఖండ్ రాష్ట్రం రాంచి నగరంలో ఈ నెల 23 నుండి 26 వరకు నిర్వహించనున్న 25వ జాతీయ స్థాయి అండర్-14 సెపక్ తక్రా పోటీలకు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనా మండలం గోలేటి గ్రామానికి చెందిన కుమ్మరి మల్లేష్, కుమ్మరి లావణ్య మేనేజర్లుగా ఎంపికయ్యారు. బాలుర అండర్-14 జట్టుకు మల్లేష్ మేనేజర్‌గా, బాలికల అండర్-14 జట్టుకు లావణ్య మేనేజర్‌గా వ్యవహరించనున్నారని తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మల్లేష్, లావణ్య దంపతులుగా ఉండగా, వారి చిన్న కుమార్తె కుమ్మరి శ్రీవల్లి కూడా ఈ టోర్నమెంట్‌లో పాల్గొనడం గోలేటి గ్రామానికి గర్వకారణంగా మారింది. కుమ్మరి మల్లేష్ గతంలో 2005లో ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగిన సీనియర్ జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీల్లో పాల్గొన్నారు. అలాగే 2006, 2008 సంవత్సరాల్లో హైదరాబాద్‌లోని విక్టరీ ప్లే గ్రౌండ్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో రిఫరీగా సేవలందించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సెపక్ తక్రా సంఘం కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 2000 నుండి 2026 వరకు కోచ్, రిఫరీగా సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా మల్లేష్, లావణ్యలను తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా సంఘం సంయుక్త కార్యదర్శి పి. శిరీష, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కె. భాస్కర్, ఆర్. రామకృష్ణ, కొమురం భీమ్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ వర్కింగ్ అధ్యక్షుడు ఆర్. నారాయణ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎస్. తిరుపతి, కమిటీ సభ్యులు పి. సాంబయ్య, పి. సదానందం రెడ్డి, సతీష్, జి. అనిల్ గౌడ్, జి. శ్రీధర్ తదితరులు అభినందించారు.



# విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఎస్ఎఫ్ఐ నిరసన

**మంచిర్యాల జిల్లా కేంద్రంలో బడ్జెట్ పత్రాలు దగ్ధం చేస్తూ ఆందోళన**

**మంచిర్యాల, 21,మార్చి (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో విద్యారంగానికి చేసిన కేటాయింపులు వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా ఉన్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తీవ్రంగా విమర్శించింది. జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేస్తూ శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శనిగరపు రజినీకాంత్ మాట్లాడుతూ, ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో భారీ హామీలు, ఆకర్షణీయ పదజాలం వినిపించినా, విద్యార్థులు ఎదుర్కొంటున్న అసలు సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపలేదన్నారు. “నాణ్యమైన విద్య”, “అంతర్జాతీయ ప్రమాణాలు”, “డిజిటల్ అభివృద్ధి” వంటి పదాలు కేవలం అంకెల గారడీ మాత్రమేనని విమర్శించారు. మొత్తం 3,24,234 కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 26,674 కోట్లు (8.22 శాతం ) మాత్రమే కేటాయించారని, ఇది కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన 15 శాతానికి కూడా చేరుకోలేదని తెలిపారు. కనీసం 10 శాతం కూడా కేటాయించకపోవడం ప్రభుత్వం మాటలకూ, చేతలకూ మధ్య వ్యత్యాసాన్ని చూపుతుందన్నారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధిపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, ఉస్మానియా, కాకతీయ వంటి యూనివర్సిటీలలో మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందన్నారు. గత బడ్జెట్‌లో ప్రకటించిన నిధులు విడుదల కాలేదని, ఇప్పుడు మళ్లీ




అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తామని చెప్పడం విద్యార్థులను మోసం చేయడమేనని విమర్శించారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి గతంలో కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోయినా, మళ్లీ 400 కోట్లు కేటాయించడం వ్యర్థమని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి సీఎం పర్యటనలో ప్రకటించిన 1000 కోట్లు తప్ప కొత్తగా నిధులు కేటాయించలేదని తెలిపారు. ఉన్నత విద్యపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతోందని, ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని ప్రకటించినా, వాటికి తగిన నిధులు కేటాయించలేదని విమర్శించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో 5 వేల కోట్లు కేటాయించినా, అమలు విధానం స్పష్టంగా లేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల సమస్యపై ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, 4,343 కోట్లు కేటాయిస్తామని చెప్పినా, ఇప్పటికే 9,500 కోట్లకు పైగా ఉన్న బకాయిల చెల్లింపుపై స్పష్టత లేదన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీజేపీ పార్టీ ఒక సిద్ధాంతం కోసం పని చేసే పార్టీ



- రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరవెల్లి
- మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ శిక్షణ తరగతులకు శ్రీకారం

**మంచిర్యాల, 21 మార్చి (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఒక స్పష్టమైన సిద్ధాంతంతో దేశ సేవ కోసం నిరంతరం పనిచేసే పార్టీ అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరవెల్లి అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న బీజేపీ శిక్షణ తరగతులను శనివారం ఆయన ఘనంగా ప్రారంభించి మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ సంస్థాగత బలపరిచే కార్యక్రమాల్లో భాగంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ శిక్షణ తరగతులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్‌లో తాండ్ర పాపరాయుడు ఫంక్షన్ హాల్‌లో రెండు రోజులపాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరవెల్లి మాట్లాడుతూ, బీజేపీ పార్టీ కేవలం రాజకీయాలకే పరిమితమవకుండా, ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ప్రజలకు సేవ చేయడం, సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడం బీజేపీ కార్యకర్తల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. శిక్షణ తరగతుల ద్వారా పార్టీ సిద్ధాంతాలు, విధానాలు, కార్యాచరణపై స్పష్టత పెరుగుతుందని, నాయకత్వ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, ప్రతి కార్యకర్త పార్టీ



సిద్ధాంతాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలని, ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పొరేషన్ జోనల్ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్‌కుమార్, రంగ శ్రీశైలం, కుర్రే చక్రవర్తి, సత్రం రమేష్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణమూర్తి, కార్పొరేటర్లు ముఖేష్ గౌడ్, కస్తూరి నాగరాజు, వనపర్తి కేత, తోటపల్లి రాజేశ్వరి, బోట్ల అనిత తదితరులు పాల్గొన్నారు.





# బీసీ కమిషన్ చైర్మన్‌గా సాధ్వి నిరంజన్ జ్యోతి నియామకం

**గంగపుత్ర సంఘం హర్షం, స్వీట్ల పంపిణీ**

**మంచిర్యాల, 21,మార్చి (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం జాతీయ బీసీ కమిషన్ చైర్మన్‌గా సాధ్వి నిరంజన్ జ్యోతి నియామకాన్ని స్వాగతిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంచిర్యాల జిల్లా తెలంగాణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శనివారం స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, బీసీలలో అత్యంత వెనుకబడిన గంగపుత్ర కులానికి చెందిన సాధ్వి నిరంజన్ జ్యోతి గారిని కీలక పదవికి ఎంపిక చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. గంగపుత్ర సమాజానికి ఇది గర్వకారణమన్నారు. రాబోయే రోజుల్లో బీసీల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతూ, గంగపుత్రులు వారిని స్ఫూర్తిగా తీసుకుని రాజకీయాల్లో ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గంగపుత్రుల సంఘం మంచిర్యాల పట్టణ అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, యువజన విభాగ అధ్యక్షులు మంచిర్ల సదానందం, పంపరి వేణుగోపాల్, బీసీ నాయకులు వేముల అశోక్, మేడి శేఖర్, జంబోజు శ్రీనివాస్, రాచమల్ల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల అభ్యున్నతికి బీఆర్ఎస్ కృషి

**మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**



**మంచిర్యాల, 21,మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాలలో శనివారం జరిగిన రంజాన్ పర్వదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ముస్లింలకు అత్యధిక ప్రాధాన్యత లభించిందని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తమ హయాంలో మైనారిటీల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ఖాదీం ఈద్గా మరియు అండలమ్మ కాలనీలోని క్వారీ రోడ్ ఈద్గా మసీదులను సందర్శించి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మత సామరస్యాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రీఛార్జ్ తో వినియోగదారుల జేబులకు చిల్లులు!

**మంచిర్యాలరూరల్ మార్చి21(ప్రజాజ్యోతి ):** ప్రస్తుత డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ ప్రతి వ్యక్తి జీవితంలో అవిభాజ్య భాగంగా మారింది.చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ మొబైల్ సేవలను వినియోగిస్తున్నారు.కాల్స్, ఇంటర్నెట్,ఆన్లైన్ సేవలు,బ్యాంకింగ్,విద్య, ఉద్యోగం ప్రతి అంశంలో సిమ్ కార్డు కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలో ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్, ఎయిర్టెల్,వోడాఫోన్ ఐడియా(వీఐ),జియో అనే నాలుగు ప్రధాన టెలికాం కంపెనీలు వినియోగదారులను ఆకట్టుకునేలా పోటీ పడుతున్నాయి.రీఛార్జ్ ధరలు,డేటా,వాలిడిటీ, నెట్వర్క్ పరంగా ఒక్కో కంపెనీ ప్రత్యేకతను కలిగి ఉంది.

బీఎస్ఎన్ఎల్ తక్కువ ధరలో దీర్ఘకాల వాలిడిటీ ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా బలంగా కొనసాగుతోంది.తక్కువ ధరలతో ఎక్కువ రోజుల వాలిడిటీ ఇవ్వడం ఈ కంపెనీ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.

107 రీఛార్జ్తో సుమారు 35 రోజుల వాలిడిటీ,₹197 ప్లాన్లో 70 రోజులు,₹397 ప్లాన్లో సుమారు 150 రోజుల వాలిడిటీ లభిస్తుంది. అలాగే ₹666 ప్లాన్లో 100 రోజులకు పైగా అన్లిమిటెడ్ కాల్స్,డేటా అందుబాటులో ఉంటుంది.గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్ బాగుండటం బీఎస్ఎన్ఎల్కు ప్లస్ పాయింట్.అయితే 4జి సేవలు ఇంకా పూర్తిగా అందుబాటులో లేకపోవడం వినియోగదారులకు కొంత ఇబ్బంది కలిగిస్తోంది. నగరాల్లో ఇంటర్నెట్ స్పీడ్ తక్కువగా ఉండటం మరో లోపంగా ప్రజలు భావిస్తున్నారు.తక్కువ ధర,ఎక్కువవాలిడిటీ,గ్రామీణ కవరేజ్4జి పరిమితం,స్పీడ్ తక్కువగా ఉంటుంది.

ఎయిర్టెల్ స్థిరమైన నెట్వర్క్, వేగవంతమైన ఇంటర్నెట్ ఎయిర్టెల్ కంపెనీ వినియోగదారులకు స్థిరమైన నెట్వర్క్, మంచి కాల్ క్లారిటీ అందిస్తోంది.నగరాల్లో 5జి సేవలు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి.₹199 ప్లాన్లో28రోజుల వాలిడిటీ,₹299 ప్లాన్లో రోజుకు 1.5జీబీ డేటా,₹479 ప్లాన్లో 56 రోజులు, ₹719 ప్లాన్లో 84 రోజులు వాలిడిటీ లభిస్తుంది.అలాగే వార్షిక ప్లాన్లు కూడా అందుబాటులో ఉన్నాయి.నెట్వర్క్ స్టేబుల్గా ఉండటం ఈ కంపెనీ ప్రధాన బలం.అందుచేత ఇతర కంపెనీలతో పోలిస్తే రీఛార్జ్ ధరలు కొంచెం ఎక్కువగా ఉండటం వినియోగదారులు చెబుతున్నారు.మంచి నెట్వర్క్,5జి,కాల్ క్లారిటీ ధర ఎక్కువగా ఉన్నట్లు




వినియోగదారులు తెలుపుతున్నారు.

**వీఐ అదనపు డేటా ఆఫర్లతో ఆకర్షణ**

వోడాఫోన్ ఐడియా (వీఐ) వినియోగదారులను ఆకట్టుకునేందుకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తోంది.నైట్ అన్లిమిటెడ్ డేటా,వీకెండ్ డేటా రోల్ ఓవర్ వంటి సదుపాయాలు ఉన్నాయి.₹199 ప్లాన్లో28రోజులు, ₹299 ప్లాన్లో రోజుకు 1.5జీబీ డేటా,₹479 ప్లాన్లో 56 రోజులు,₹719 ప్లాన్లో 84 రోజుల వాలిడిటీ అందుబాటులో ఉంది. అదనపు డేటా ఆఫర్లు లాభంగా ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో నెట్వర్క్ బలహీనంగా ఉండటం వినియోగదారులను ఇబ్బంది పెడుతోంది.నైట్ డేటా,వీకెండ్ రోల్ ఓవర్, నెట్వర్క్ అస్థిరంగా ఉన్నట్టు సమాచారం.

**జియో సిమ్ తక్కువ ధరలో ఎక్కువ డేటా**

జియో కంపెనీ ప్రవేశంతో టెలికాం రంగంలో పెద్ద మార్పులుచోటుచేసుకున్నాయి.ప్రారంభంలో ఉచిత డేటా,కాల్స్ ఇవ్వడంతో భారీగా వినియోగదారులు పెరిగారు. ప్రస్తుతం కూడా తక్కువ ధరలో ఎక్కువ డేటా అందిస్తోంది.₹209 ప్లాన్లో 28 రోజులు, ₹299 ప్లాన్లో రోజుకు 1.5జీబీ డేటా, ₹479 ప్లాన్లో 56 రోజులు, ₹719 ప్లాన్లో 84 రోజులు వాలిడిటీ లభిస్తుంది. అలాగే 5జి సేవలు అనేక ప్రాంతాల్లో అందుబాటులోఉన్నాయి. వినియోగదారులు ఎక్కువగా ఉండటం వల్ల కొన్నిసార్లు ఇంటర్నెట్ స్పీడ్ తగ్గుతుందని వినియోగదారులు చెబుతున్నారు.ఎక్కువ డేటా,5జి ,మంచి కవరేజ్,నెట్వర్క్ బిజీబిజీగా ఉంటుంది. నాలుగు కంపెనీల మధ్య తేడాలు చాలా వరకు ఉన్నాయి.

# తాండూరులో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ.

**తాండూరు మార్చి 21 ప్రజాజ్యోతి:** తాండూరు మండలంలో ముస్లిం సోదరులు ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ జరుపుకున్నారు ఈ సందర్భంగా తాండూర్ ఐబి మాదారం మసీద్ తాండూర్ జామా మసీద్ లో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు నమాజ్ చదివి రంజాన్ పండుగ జరుపుకున్నారు ఈ సందర్భంగా జామా మసీద్ ఇమామ్ అబ్దుల్ కరీం సహాబ్ ఈద్ఉల్ఫిత నమాజ్ నిర్వహించి లోక కళ్యాణానికై ప్రార్థనలు చేశారు తాండూర్ జామా మసీదులో దాదాపు 1200 మంది ముస్లిం సోదరులు ఈద్ఉల్ఫితర్ నమాజ్ లో పాల్గొన్నారు తాండూరు మండలానికి చెందిన నాయకులు మసీద్ వద్దకు చేరుకుని ముస్లిం సోదరులతో అలైబలై కలుస్తూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు తాండూర్ గ్రామానికి చెందిన నాయకులు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు మసీదుల వద్ద తాండూర్ సీఐ దేవయ్య ఆధ్వర్యంలో తాండూర్ ఎస్సై ప్రసాద్ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు నిర్వహించారు. .





# మంచిర్యాల అభివృద్ధే లక్ష్యం ( మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, 21,మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల నియోజకవర్గంలో, మంచిర్యాల పట్టణంలో అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూర్చేందుకు కట్టుబడి ఉన్నామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ నుంచి శ్రీనివాస్ థియేటర్ వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులను ఆయన శనివారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణలో మంచిర్యాలను తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడం తమ లక్ష్యమని అన్నారు. రహదారుల విస్తరణతో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వ్యాపార కార్యకలాపాలు కూడా మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని, రోడ్డు విస్తరణలో భాగంగా ఇబ్బందులు ఎదురైనా ప్రజలు సహనంతో ముందుకు రావాలని కోరారు. పట్టణాన్ని శుభ్రంగా, సక్రమంగా అభివృద్ధి చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ, చల్లని నీటి పంపిణీ

**మంచిర్యాల, 21,మార్చి (ప్రజా జ్యోతి):** ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఐబి చౌరస్తాలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో మూడవ రోజు మజ్జిగ మరియు చల్లని నీటి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 43వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చిలువేరు జ్యోతి – శ్రీనివాస్ దంపతులు దాతలుగా వ్యవహరించగా, వారికి వాసవి క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి వాసవి క్లబ్ గవర్నర్ పుల్లూరి బాల్మోహన్, క్యాబినెట్ సెక్రటరీ కేశెట్టి వంశీకృష్ణ, జోన్ చైర్పర్సన్ ఇరుకుల్ల సూర్యనారాయణ, ప్రోగ్రాం చైర్మన్ పడకంటి శ్రీనివాస్ తదితరులు హాజరై సేవ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం మాత్రమే కాకుండా, సేవాభావంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు, పాదచారులు ఈ సేవలను వినియోగించుకుంటూ క్లబ్ సభ్యులను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని వాసవి క్లబ్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, స్థానికులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కాంగ్రెస్ కమిటీపై అసంతృప్తితో సీనియర్ నాయకుడు రాపర్తి మురళి రాజీనామా

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 21 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్: జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు బయట పడుతున్నాయి. జిల్లా కాంగ్రెస్ కమిటీ నియామకంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీ సీనియర్ నాయకుడు రాపర్తి మురళి తన జిల్లా ఎగ్జిక్యూటివ్ పదవికి రాజీనామా చేశారు. ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలను సంప్రదించకుండా ఏకపక్షంగా జిల్లా కమిటీని ఏర్పాటు చేశారని మురళి ఆరోపించారు. ఇటువంటి నిర్ణయాలు పార్టీ బలోపేతానికి దోహదం చేయవని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల కార్యకర్తల్లో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్నారు. జిల్లా కమిటీని తక్షణమే రద్దు చేసి, పార్టీకి దీర్ఘకాలంగా



సేవలందిస్తున్న సీనియర్ నాయకులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమగ్ర చర్చల అనంతరం కమిటీని పునర్వ్యవస్థీకరించాలని సూచించారు. ఈ నేపథ్యంలో తనకు అప్పగించిన జిల్లా ఎగ్జిక్యూటివ్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు మురళి తెలిపారు. తన రాజీనామాతో పార్టీ అధిష్ఠానం స్పందించి తగిన చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాపర్తి మురళి రాజీనామాతో జిల్లా కాంగ్రెస్‌లో అంతర్గత పరిస్థితులపై చర్చలు మొదలయ్యాయి. మరికొందరు నాయకులు కూడా అసంతృప్తితో ఉన్నారనే ప్రచారం జరుగుతుండగా, రాబోయే రోజుల్లో పరిస్థితులు ఎలా మారుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

## మంత్రి పదవిపైనే మక్కువ ఎక్కువ చైర్మన్ పదవిని తిరస్కరించిన ఎమ్మెల్యే?

**మంచిర్యాల, 21, మార్చి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో మంత్రి పదవుల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తీరు ప్రస్తుతం పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మంత్రి పదవి విషయంలో ఆయన చూపుతున్న పట్టుదల, చైర్మన్ పదవిని తిరస్కరించినట్లు వస్తున్న ప్రచారం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది.



**పార్టీ కోసం నిరంతర శ్రమద మంత్రి పదవిపై ఆశలు**

పార్టీ కష్టకాలంలోనూ క్షేత్రస్థాయిలో శ్రమించి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిగా ప్రేమ్ సాగర్ రావు గుర్తింపు పొందారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రారంభమై, మంచిర్యాల జిల్లా ఏర్పాటయ్యాక కూడా పార్టీ విస్తరణలో ఆయన పాత్ర కీలకమని స్థానిక నాయకులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తనకు మంత్రి పదవి ఖాయం అవుతుందని ఆయన వర్గాలు భావించాయి. కేబినెట్ విస్తరణలో నిరాశ అసంతృప్తి బహిర్గతం అయితే కేబినెట్ విస్తరణలో తనకు అవకాశం రాకపోవడం, అదే జిల్లాకు చెందిన మరో ఎమ్మెల్యేకు మంత్రి పదవి దక్కడం ప్రేమ్ సాగర్ రావులో అసంతృప్తిని పెంచింది. ఈ విషయంపై ఆయన బహిరంగంగానే స్పందిస్తూ తన ఆవేదనను వ్యక్తం చేసినట్లు సమాచారం. పార్టీకి చేసిన సేవలను పరిగణనలోకి తీసుకుని తానూ మంత్రి పదవికి అర్హుడినేనని ఆయన స్పష్టం చేస్తున్నట్లు ప్రచారం కూడా జరిగింది.

**చైర్మన్ పదవికి నోడ మంత్రి పదవిపైనే పట్టుదల.....**

పార్టీ పెద్దలు ఆయనను ప్రసన్నం చేసుకునేందుకు కేబినెట్ హోదా కలిగిన సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇచ్చారు. ఆ చైర్మన్ పదవి వచ్చి నెలలు గడుస్తున్నా తీసుకోలేదు ప్రమాణ స్వీకారం చేయలేదు. అయితే ప్రేమ్ సాగర్ రావు ఆ పదవిని స్వీకరించకుండా, మంత్రి పదవే కావాలని స్పష్టం చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇదే అంశం ప్రస్తుతం కాంగ్రెస్‌లో పెద్ద చర్చకు దారితీసింది.

**ఖాళీ మంత్రి పదవులు ఆశల లెక్కలు......**

ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో కొన్ని పదవులు ఖాళీగా ఉన్న నేపథ్యంలో, ఆ ఖాళీల్లో తనకు అవకాశం దక్కుతుందనే ఆశతో ప్రేమ్ సాగర్ రావు ఇంకా ఆశతో ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన అనుచరులు కూడా ఇదే డిమాండ్‌తో పార్టీపై ఒత్తిడి పెంచుతున్నారనే ప్రచారం ఉంది.

## తెలంగాణ బడ్జెట్ వ్యతిరేకంగా ప్రజాసంఘాలు దిష్టిబొమ్మ దహనం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 21 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో మార్చి బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 3.24.234 లక్షల కోట్లు బడ్జెట్ కేవలం అంకెలకు పరిమితం అయ్యిందని ప్రజాసంఘాలు నిరాశ వ్యక్తం చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల సరిపడని బడ్జెట్ క్షేత్రాలు కార్మికులు, కృషి దళిత, గిరిజన, విద్యార్థి వర్గాలకే ఉపయోగపడట్లేదని సమీక్షలో తెలిపారు. ఈ నేపథ్యంలో డి వై ఎఫ్ ఐ , కేవీపియస్స్ , సీఐటీయూ , టీఏజీఎస్ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజాసంఘాలు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి గోడిసెల్ కార్తీక్ మాట్లాడుతూ, కొత్త బడ్జెట్ ద్వారా యువతకు అనేక హామీలు నెరవేరలేదు, నిరుద్యోగ యువతకు ఖాళీలను భర్తీ చేయడం లేదని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన పేర్కొన్నారు, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అందించవలసిన నిధులు కూడా లబ్ధిదారులకు ఇవ్వబడటం లేదు. సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్ ఈ బడ్జెట్ కార్మికులకు ఉపయోగపడదని, జీతాలకు సరిపడే విధంగా




ప్రణాళికలు లేవని తెలిపారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ, దళితులు, ఎస్సి /ఎస్టీ /బీసీ వర్గాల సంక్షేమానికి బడ్జెట్ ఉపయోగపడలేదని, విద్యాహాల, గురుకుల పాఠశాల అభివృద్ధికి అనుకూలంగా లేదని విమర్శించారు.



## డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క సమక్షంలో చేరికలు

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 21 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. తిర్యాని మండలంలోని గొడెల్‌పల్లి, ములకలమంద గ్రామాలకు చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో నిర్వహించగా, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సమక్షంలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా వార్డు సభ్యులు కొట్నాక్ పవన్‌కుమార్, కొట్నాక్ తులసిరాం సహా పలువురికి సుగుణక్క పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం స్థానిక నాయకులు, సర్పంచులు, కార్యకర్తలతో సమావేశమై పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసే కార్యకర్తలకు తగిన గౌరవం, గుర్తింపు లభిస్తుందని సుగుణక్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**జన్నారం,మార్చ్21(ప్రజాజ్యోతి):** రంజాన్ పండగను పురస్కరించుకొని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జన్నారం మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఫసి ఉల్లా,జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇసాక్ లను కలిసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి,సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.ముప్పై రోజుల కఠోర ఉపవాసాలు, ప్రార్థనల ద్వారా మనసు నిచ్చలంగా ఉంటుందని అన్నారు.మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ,ఏఈవో అక్రముల్లా, మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్,రియజోద్దీన్, రజాక్,మోసిన్ ఖాన్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్,రఫీ ఉల్లా, తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను ఘనంగా సన్మానించారు.



# చెన్నూరుకు శాశ్వత మంచినీటి పరిష్కారం



మంత్రి వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల, 21, మార్చి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా నెల్లూరు నియోజకవర్గంలోని చెన్నూరు పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద కోటి 87 లక్షల రూపాయల నిధులతో కుమ్మరి కుంట పునర్జీవ అభివృద్ధి పనులకు కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గంలో శాశ్వతంగా మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీటిని సమృద్ధిగా అందించేందుకు అమృత్ స్కీమ్ కింద 100 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ప్రస్తుతం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మిషన్ భగీరథ ప్రాజెక్ట్ పూర్తిగా విఫలమైందని విమర్శించిన మంత్రి, చెన్నూరుకు గోదావరి నది నుంచి తాగునీరు తీసుకురావడానికి 45 కోట్లతో లింక్ కనెక్టివిటీ ప్రణాళికపై కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇప్పటికే కలిసి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు,త్వరలో చెన్నూరు నియోజకవర్గంలో మంచినీటి కరువు పూర్తిగా తొలగిపోతుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే కుమ్మరి కుంటను సుందరీకరించి టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు అత్యవసరం

**మంచిర్యాల, 21,మార్చి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి సంస్థ సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని బీఎంఎస్ నాయకులు అన్నారు. జాతీయ బీఎంఎస్ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నాయకులు, తాజాగా సింగరేణి బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతిని హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శనివారం కలుసుకుని పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బీఎంఎస్ పలు ముఖ్య సూచనలు చేసింది. సింగరేణి సంస్థ బలోపేతం కోసం కొత్త బొగ్గు గనులను వేలంపాట ద్వారా సాధించాల్సిన అవసరం ఉందని, అలాగే తెలంగాణ ట్రాన్స్కో, జెన్కో సంస్థల నుండి రావలసిన సుమారు 50 కోట్ల బకాయిలను తక్షణమే వసూలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కార్మిక సంఘాల మెంబర్షిప్ వసూళ్లను కోల్ ఇండియా నమూనాలో అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, కొత్త గనుల సాధన ద్వారా సంస్థ ఆర్థికంగా బలపడటంతో పాటు కార్మికుల భవిష్యత్ భద్రత కూడా మెరుగుపడుతుందని అన్నారు. దీనిపై స్పందించిన సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఈ అంశాల్లో బీఎంఎస్ సహకారం అవసరమని తెలిపారు. బకాయిల విషయమై బడ్జెట్ అనంతరం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని సీఎండీ హామీ ఇచ్చారు. అలాగే కార్మిక సంఘాల సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికలలో రాజకీయ జోక్యం వల్ల సమస్యలు తలెత్తుతున్నా యని గుర్తించి, చెక్-ఆఫ్ సిస్టమ్ అమలు అంశాన్ని డైరెక్టర్ (పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్)తో చర్చించి నిర్ణయం తీసుకుంటా మన్నారు. ఈ సమావేశంలో పి. మాధవ నాయక్ (అబకిమ్స్ కార్యదర్శి), మండ రమాకాంత్ (సింగరేణి పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి), యాదగిరి సత్తయ్య (యూనియన్ అధ్యక్షుడు), యతిపతి సారంగపాణి (ప్రధాన కార్యదర్శి), టి.ఎస్. పవన్ కుమార్ (చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ) తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా నాయకులు సీఎండీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలకగా, సీఎండీ లక్ష్మారెడ్డిని శాలువాతో సత్కరించారు.





# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన అజ్మీరా శ్యామ్ నాయక్

**ఆసిఫాబాద్, టౌన్ మార్చి 21 ప్రజా జ్యోతి :** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ముస్లిం సోదరులకు హృదయపూర్వక ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ కూడా ఉన్ముఖ్యంగా పాల్గొన్నారు. శనివారం పట్టణంలోని నూర్ నగర్ ఈద్గా వద్ద నిర్వహించిన సామూహిక ప్రార్థనలో పాల్గొన్న అనంతరం, అజ్మీరా శ్యామ్ నాయక్ గారు ముస్లిం సోదరులను ఆత్మీయంగా ఆలింగనం చేసి శుభాకాంక్షలు అందజేశారు. అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, రంజాన్ పండుగ క్రమశిక్షణ, సోదరభావం మరియు మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు అల్లాహ్ దీవనలతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తారీక్, భీం రావు, ప్రధాన కార్యదర్శి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గాధవేణి మల్లేష్, కౌన్సిలర్ వినోద్, ఏఎంసీ డైరెక్టర్లు విశ్వనాథ్, మారుతి పటేల్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# బంబారా ఐపీఎల్ 20-20 మ్యాచ్ లో మేస్త్రం లాలాజీ బాంబింగ్ ఇన్నింగ్స్ బావనే రిషీ జట్టుకు ఘన విజయం

**కొమురం భీం జిల్లా । ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ । మార్చి 21:** వాంకిడి మండలంలోని బంబారా గ్రామంలో నిర్వహించిన ఐపీఎల్ 20-20 మ్యాచ్ ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేసిందిడ చివరి వరకూ హోరాహోరీగా సాగిన ఈ పోరులో బావనే రిషీ జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన మేస్త్రిరం జట్టు 81 పరుగులు చేసిందిడ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సర్పంచ్ కింగ్ జట్టు ప్రారంభంలో బాగానే ఆడినా చివరి దశలో ఒత్తిడికి గురైందిడ మ్యాచ్ క్లైమాక్స్‌కు చేరేసరికి పరిస్థితి మరింత ఉత్కంఠభరితంగా మారింది. చివరి ఓవర్లో గెలవాలంటే ఆరు బంతుల్లో 21 పరుగులు అవసరండ ప్రేక్షకులు ఊపిరి బిగపట్టారుడ ఇదే సమయంలో క్రీజ్‌లో ఉన్న మేస్త్రం లాలాజీ తన అసలు ఆట చూపించాడుడ వరుసగా బౌండరీలు, సిక్సర్లు బాదుతూ మ్యాచ్‌ను పూర్తిగా తారుమారు చేశాడు. చివరి బంతికి అద్భుత షాట్‌తో గెలుపును ఖాయం చేశాడుడ మైదానం మొత్తం సంబరాల్లో మునిగిపోయిందిడ బావనే రిషీ జట్టు ఘన విజయం సాధించింది సర్పంచ్ కింగ్ జట్టు తరఫున కెప్టెన్ బెండారి కృష్ణ, ఆటగాడు జాడే సంతోష్ పోరాడినప్పటికీ చివరికి ఓటమిని చవిచూడాల్సి వచ్చింది.మేస్త్రం లాలాజీ తన బాంబింగ్ ఇన్నింగ్స్‌తో మ్యాచ్ హీరోగా నిలిచి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాడు.

ముగింపు: ఆరు బంతుల్లో 21 పరుగులుడ అసాధ్యాన్ని సాధ్యంగా మార్చిన లాలాజీ ఇన్నింగ్స్ బంబారా ఐపీఎల్‌లో చిరస్మరణీయంగా నిలిచింది!



# ఖానాపూర్ లో సీతా రాముల నవరాత్రులు,పురవీధుల్లో పల్లకి ఊరేగింపు

**ఖానాపూర్ మార్చి 21 (ప్రజా జ్యోతి ) :** హైందవ సమాజ పండగల్లో అత్యంత ముఖ్యమైన ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీరామ నవమి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ఉత్తర వాహిని గౌతమీ నది తీరాన అతి పురాతన నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం శ్రీరామ నగర్ లో గల సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నూతన తెలుగు సంవత్సరాది ఉగాది రోజు నుండి 9 రోజుల వరకు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని పురవీధుల్లో రాములవారి పల్లకి సేవను కొనసాగిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులుఅల్లాడి వెంకటేశ్వర్లు తెలిపారు ఉగాది పర్వదిన రాములోరి కళ్యాణ పత్రికను ఆవిష్కరించారు సీత రాములోరి కార్యక్రమాలు అత్యంత వైభవంగా వేద పండితులు నిమ్మగడ్డ శివప్రసాద్ పంతులు రామోజీల రామకృష్ణ శర్మల ఆధ్వర్యంలో అర్చకులు విష్ణుభట్ల కీర్తి రాఘవ శర్మ రాజశేఖర శర్మ పర్యవేక్షణలో నిర్వహిస్తామన్నారు 22 ఆదివారం సీతారాముల పల్లకి శ్రీరామ్ నగర్ లోని పలు ప్రాంతాల్లో సాయంత్రం 6 గంటలకు ఊరేగింపు కాగా సోమవారం 23 తేది మహాలక్ష్మి



ఆలయం శివాజీ నగర్ అంబేద్కర్ నగర్లో మంగళవారం 24 ఇంద్రనగర్ బుధవారం 25 పద్మావతి నగర్ విద్యానగర్ సుభాష్ నగర్ మీదుగా గాంధీ నగర్ గురువారం 26 శ్రీరాంనగర్ ఆలయం ప్రాంగణంలో పల్లకి సేవలో జరిగి 27న సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించి అదే రోజు మధ్యాహ్నం మహా అన్నదానం తో పాటు సాయంత్రం రథోత్సవం జాతర కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ తెలిపింది ఈ కార్యక్రమంలో రాములవారి భక్తులు ఆంజనేయస్వామి దీక్షాపరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా శాంతియుతంగా నిర్వహించి సీత రామచంద్ర లక్ష్మణ్ ఆంజనేయ స్వాముల కృపకు పాత్రులు కావాలని కోరుతున్నారు

# పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు

**బోథ్, మార్చి 21 (ప్రజా జ్యోతి):** పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు అని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ పేర్కొన్నారు. శుక్రవారం రంజాన్ పండుగ సందర్భంగా బోథ్ మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పండుగలను జరుపుకోవడం ద్వారా సామాజిక సౌభ్రాతృత్వం మరింత బలపడుతుంది అని తెలిపారు. అలాగే రంజాన్ మాసం సహనం, త్యాగం, ప్రేమ సౌహార్దానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించడంలో ఈ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పండుగలను జరుపుకోవడం ద్వారా సామాజిక



సౌభ్రాతృత్వం మరింత బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముస్లిం పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెంబి గిరిజన మండలానికి జిల్లా కార్యవర్గంలో చోటు

**ఖానాపూర్ (పెంబి) మార్చ్ 21 (ప్రజా జ్యోతి ) :** కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా అధ్యక్షులు వెడ్మ బొజ్జుపటేల్ ఖానాపూర్ ఎమ్మెల్యే జిల్లా కార్యవర్గంలో పెంబి గిరిజన మండలానికి సముచిత స్థానం లభించిందని పెంబి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మల్లె పెల్లి సత్యనారాయణ స్వామి అన్నారు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా గుడిసె రమేష్ యాదవ్ తోపాటు జిల్లా కార్యవర్గంలో గిరిజన గోండు తెగకు చెందిన టేకం భీమ్రావుకు సభ్యులుగా ఎన్నుకోవడం పట్ల జిల్లా అధ్యక్షుడు బొజ్జు పటేల్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు





## ఉత్తమ అటవీ ఉప క్షేత్రాధికారి ఎండి నజీర్ ఖాన్ ఎన్నిక

**సారంగాపూర్, మర్చి 21,ప్రజా జ్యోతి :** ప్రపంచ అటవీ దినోత్సవ సందర్భంగా "రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అటవీ అధికారిగా" సారంగాపూర్ ఉప అటవీ క్షేత్రాధికారి, ఎండి నజీర్ ఖాన్ ఎన్నిక అయ్యారు.మార్చ్ 23 రోజున తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ దూలపల్లి, హైదరాబాద్ యందు నిర్వహించబడుతున్న కార్యక్రమంలో అటవీ శాఖ మాత్యులు కొండ సురేఖ,అహ్మద్ నదీమ్ ఐఏఎస్, ప్రిన్సిపల్ సెక్రెటరీ , సి సువర్ణ, ఐఎఫ్ఎస్- ప్రధాన అటవీ సంరక్షణ అధికారి (రాజజఖీ ) చేతుల మీదుగా ప్రధానం చేయబడుతుంది. అటవీ సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ,అటవీ అభివృద్ధి కార్యక్రమాలు, అనేక అవగాహన కార్యక్రమాలు- తద్వారా ప్రజలలో చైతన్యం కలిగించడం, ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ -2026 పక్కద్బందీగా నిర్వహించడం వి్షె వివిధ అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ఈ అవార్డుకు ఎన్నికయ్యారు. ఆయనకు మండల వాసులు, అధికారులు, నాయకులు అభినందనలు తెలిపారు.



## నవోదయ లో వింధ్య పాఠశాల విద్యార్థుల ప్రతభ

**సారంగాపూర్, మర్చి 21,ప్రజా జ్యోతి :** మండలంలోని వింధ్యా పాఠశాల విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి నవోదయ విశ్వ విద్యాలయంలో సీట్లు సాధించరు.ఏ.అక్షర, అర్.రుగ్వేద్ ను కరస్పాండెంట్ ఆకుల రమేష్, ప్రిన్సిపల్ కే. నవీన్ కుమార్ ఉపాధ్యాయులు శ్రీరామ్ శ్రీనివాస్ ,పల్లవి. శ్రీలత, సాయినాథ్ ,లావణ్య, సుమన్య, మంజుల ,తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.






## చలో ఢిల్లీ పోస్టర్ల ఆవిష్కరణ

**-గిరిజన హక్కుల పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపు**

**నేరడిగొండ మార్చి 21 ( ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో గిరిజన సురక్ష మంచ్ ఆధ్వర్యంలో 'చలో ఢిల్లీ' కార్యక్రమ పోస్టర్లను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. మే 23, 24, 25 తేదీలలో ఢిల్లీలో నిర్వహించనున్న ఈ సందర్భంగా లఖంపూర్ సడమకి ఆత్రం గంగారాం మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల నుండి ఆదివాసీ పటేళ్లు, యువత, మరియు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గిరిజనుల హక్కుల సాధన కోసం ఈ పోరాటం కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

-ఆత్రం సోనేరావు (మాజీ సర్మేడి)

- సెడ్మాకి గంగాధర్ (లఖంపూర్ సర్పంచ్)

-తోడషం శంకర్ (రోల్ మామడ సర్పంచ్)

-ఆత్రం నగేష్ (కోర్టికల్ మాజీ సర్పంచ్)

- గంగారాం (కుంటాల సర్పంచ్)

-నాగమల్యాల గోడం అమృత్ రావ్, కనక అమృత్, మండాడి భీంరావ్ (యాపల్ గూడా పటేల్)మరియు వివిధ గ్రామాల పటేళ్లు, ఆదివాసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**సారంగాపూర్, మర్చి 21,ప్రజా జ్యోతి :** మండలం చించొలి(బి) గ్రామానికి చెందిన పల్లెర్ల పెద్ద సాయన్న వయస్సు:61సం,, అను వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నడు.మృతుడు గత కొన్ని సం, రాల క్రితం అప్పులపాలయ్యి ఇల్లు అమ్ముకోన్నడని,మూడు నెలల నుండి ఎటువంటి పని చేయకుండా ఆర్థిక పరిస్థితి బాగాలేక మద్యానికి బానిసయ్యి తిరుగుతున్నాడు.మద్యం సేవించి తాగిన మత్తులో గ్రామ శివారులోని పాత చీఎ44 పక్కన ఞూ ఆఫీస్ వెళ్లే దారిలో చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడు. మృతుడి భార్య పల్లెర్ల నర్సవ్వ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిర్మల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పోస్ట్ మడ్డర్ చేఇంచారు.మృతుడికి ఇద్దరు కొడుకులు ఒకరు దుబాయిలో ఉండగా, ఇంకొకరు నిర్మల్ లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు.



# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ కునేరు భూమన్న

**సారంగాపూర్, మర్చి 21,ప్రజా జ్యోతి:** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మండల కేంద్ర ప్రజలకు యువ నాయకులు సర్పంచ్ కూనేరు భూమన్న హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ఆత్మశుద్ధి, సేవాభావం పెంపొందించేదని, సమాజంలో సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తుందని, రంజాన్ పండుగ ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని, ఉపవాస దీక్షలు, ప్రార్థనల ద్వారా ఆత్మశుద్ధి, సేవాభావం పెంపొందించే మహత్తరమైన పర్వదినమని పేర్కొన్నారు. ఈద్ పండుగ సమాజంలో సోదరభావం, ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పండుగగా నిలుస్తుందని ఆయన అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, రంజాన్ పండుగ అందరి జీవితాల్లో శాంతి, ఆనందం తీసుకురావాలని



ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ అయిర కృష్ణ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ హైమద్,వార్డ్ సభ్యులు ముస్లిం సోదరులు ఉన్నారు.

# అదిలాబాద్ జిల్లాలో ఘనంగా రంజాన్ వేడుకలు



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 21, (ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ పండుగను ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శ నివారం ఘనంగా జరుపుకు న్నారు. శుక్రవారం సాయంత్రం నెలవంక ను చూసిన ముస్లిం సోదరు లు శనివారం రంజాన్ పండుగకు సిద్ధమై రంగ రంగ వైభవంగా ఘనంగా జరుపు కున్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ముందుగా నే ముస్లింలు ప్రార్థనలు జరిపే ఈద్గాలను సర్వం సిద్ధం చేశా రు. తెల్లవారుజామునే నిద్ర లేచి ప్రార్థనలకు సిద్ధమై కొత్త బట్టలు వేసుకొని ఈద్గాలకు బయలుదేరారు. ప్రార్థనల కోసం ఏర్పాటు చేసిన ఈద్గాల వద్ద ముస్లింలు ఒకే వద్ద చేరి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కాజి ఆధ్వర్యంలో ఈ ప్రార్థన లు జరిగాయి. ముస్లిం సోదరుల ప్రార్థనల అనంతరం వివిధ పార్టీల నాయకులు ప్ర జా ప్రతినిధులు అధికారులు వారికి శుభాకాంక్షలు తెలిపేం దుకు ఈ ద్గాలకు పరుగులు తీశారు. ఈద్గాల వద్ద పోటా పోటీగా నాయకులు ముస్లిం లకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మొదట వారి ని అలింగనం చేసుకొని సోదర భావంతో వారికి ప్రత్యేక శుభా కాంక్షలు తెలియజేశారు. ఈదపవిత్ర రంజాన్ పండుగ సంద ర్భంగా ఆదిలాబాద్ పట్టణ కేం ద్రంలోని స్థానిక ఈద్గా వద్ద భా రీ సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా జిల్లా పోలీసు శాఖ ముందస్తుగా సమగ్ర భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపిఎస్ స్వయం గా ఈద్గా వద్దకు చేరుకొని బం దోబస్తు ఏర్పాట్లను పరిశీలిం చారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి అవ సరమైన సూచనలు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, ప్రజల సౌకర్యం కో సం ప్రత్యేక చర్యలు తీసుకోవ డం జరిగిందని తెలిపారు. ప్రా ర్థనలు ప్రశాంతంగా ముగియ డంతో సంతోషం వ్యక్తం చే స్తూ, ప్రజలకు రంజాన్ పండు గ శు భాకాంక్షలు తెలిపారు. సమాజంలో సోదరభావం, ఐ క్యతను పెంపొందించు కోవా లని పిలుపునిచ్చారు. భక్తుల రాకపోకలు పూర్తిగా ముగిసే వరకు మధ్యాహ్నం వరకు బం దోబస్తు కొనసాగుతుందని, ప్ర జలు పోలీసులకు సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్ర మంలో శిక్షణ ఐపిఎస్ అధికా రి రాహుల్ కాంత్, ఆదిలాబా ద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ప ట్టణ సిఐలు, ఎస్ఐ లు సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే ను సన్మానించిన బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థులు

**బాసర మార్చ్ 21 (ప్రజా జ్యోతి) :** అసెంబ్లీ లో బాసర ట్రిపుల్ ఐటి సమస్యలపై ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడినందుకు ట్రిపుల్ ఐటి విద్యార్థులు శాలువా తో సన్మానించారు. శనివారం భైంసా లోని ఎమ్మెల్యే నివాసం లో వారు కలిశారు. అసెంబ్లీ సాక్షిగా తమ సమస్యలను విన్నవించి, ప్రభుత్వ దృష్టికి తెచ్చినందుకు వారు ధన్యవాదములు తెలిపారు.. ట్రిపుల్ ఐటి అభివృద్ధికి, తమ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే సేవలను ఎప్పటికి గుర్తించుకుంటామ్మన్నారు. విద్య అభివృద్ధికి పాటు పడుతూ పేద విద్యార్థుల సంక్షేమానికి పాటు పడుతున్న అయన తమకు ఎల్లవేళలా అండగా ఉండాలని ఆకాంక్షించారు..

# కిర్గుల్ ( కె )రామమందిర నిర్మాణానికి 25 లక్షల నిధుల మంజూరు



**బాసర మార్చి 21 (ప్రజా జ్యోతి):** బాసర మండలం లోని కిర్గుల్ కె గ్రామం లో రామమందిర నిర్మాణానికి 25 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే రామరావ్ పటేల్ తెలియజేశారు. శనివారం అయన నివాసం లో గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు కలవడం తో ప్రొసీడింగ్ కాపీ ని అందజేశారు. దశల వారిగా గ్రామ అభివృద్ధి కి పాటు పడతానని అన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ సురేష్, గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రవి, సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీగా అగ్గు రమేష్

**నేరడిగొండ, మార్చి 21 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నేరడిగొండ మండల పరిధిలోని కుమారి గ్రామానికి చెందిన అగ్గు రమేష్ యాదవ్ కి కీలక బాధ్యతలు దక్కాయి. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు అగ్గు రమేష్ ను ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీగా నియమించారు. ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి గుర్తింపు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ కి, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాబూరావు కి, అదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డికి అగ్గు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.



